

# శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా
మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు,
శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ, 'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్


**సెలవు** పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 14వ తేదీ మంగళవారం.


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 283 పేజీలు : 8+16 వెల : 8.00



తెలంగాణ బరిలో 4798 మంది అభ్యర్థులు 5లో

మా ఆకాంక్షలు నెరవేర్చేది బిజెపియే: కృష్ణ మాదిగ 7లో


# ఎస్సీ వర్గీకరణకు ఓకే

త్వరలో కమిటీ ఏర్పాటుకు ప్రధాని మోడీ హామీ

- మాదిగల పోరాటనికి న్యాయం చేస్తాం
- 30 యేళ్లుగా పోరాటం సాగిస్తున్న మందకృష్ణ అసలైన యోధుడు
- సబ్‌కా సాథ్.. సబ్‌కా విశ్వాస్ మా విధానం
- అందరం కలిసి బంగారు తెలంగాణ నిర్మిద్దాం
- 'దళిత బంధు'తో మేలు కెసిఆర్ వర్గీయులకే
- బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అవినీతి పార్టీలే
- అంబేద్కర్‌ను రెండు సార్లు ఓడించింది కాంగ్రెస్సే
- ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేస్తున్నా కాంగ్రెస్ వ్యతిరేకించింది
- ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో ప్రధాని మోడీ





సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, మందకృష్ణ మాదిగ. సభకు అశేషంగా హాజరైన ప్రజలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్11:** మాదిగలకు అన్యాయం జరిగిందని తాము భావిస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మాదిగల పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీల హక్కుల సాధనలో తమ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని త్వరలోనే ≫2



**సభలో మందకృష్ణ మాదిగ కంటతడి**
ఓదార్చిన ప్రధాని మోడీ 2లో



ఆగిన 'రంగుల రాట్నం'

## విలక్షణ నటుడు చంద్రమోహన్ ఇకలేరు

900 పైగా చిత్రాలలో నటించి అగ్రశ్రేణి నటుడిగా ఖ్యాతి

**సోమవారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు**

**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త** ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్ ఇకలేరు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన..సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఏడాది క్రితం గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. అప్పటి నుంచి ఇంటి దగ్గరే ఉంటున్నారు. ఈ క్రమంలోనే మరింత అనారోగ్యానికి గురైన చంద్రమోహన్‌ను కుటుంబ సభ్యులు హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం కన్నుమూశారు. చంద్రమోహన్ వయస్సు 82. ఆయనకు ≫2

## కరెంట్ కావాలా! కాంగ్రెస్ కావాలా?

రైతులు ఆలోచించుకోవాలన్న మంత్రి కెటిఆర్

**రేవంత్ అహంకారంతో మాట్లాడుతున్నారని వ్యాఖ్య**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్11:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి 11 వేల కోట్ల రూపాయలను ఉచిత కరెంట్ కోసం ఖర్చు చేస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో కాంగ్రెస్‌పై, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నారని, మూడు గంటల కరెంట్ చాలని అంటున్నారు.

తెలంగాణలో ఉన్నది చిన్న,సన్నకారు రైతులే... కాబట్టి 3 గంటల కరెంట్ చాలని రేవంత్ అంటున్నారు. రైతులకు రేవంత్ క్షమాపణలు చెప్పాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 3-4 గంటలకు మించి కరెంట్ వచ్చిందా? బిఆర్ఎస్ అంటే పంట కోతలు... కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు, కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? ఆలోచించుకోండి' అని తెలంగాణ రైతులను ఉద్దేశించి కెటిఆర్ పిలుపు ఇచ్చారు. ధరణితో రైతులకు ఎంతో మేలు జరిగింది. పెండింగ్ ప్రాజెక్టులను త్వరిగతిన పూర్తి చేసుకున్నాం. కాంగ్రెస్ పాలనలో రైతులు గోస పడ్డారు. రైతులకు అండగా నిలిచిన కెసిఆర్ కావాలా? కాంగ్రెస్ కావాలా? మీటర్లు పెట్టాలని కేంద్రం బెదిరిస్తోంది. ఉచిత విద్యుత్ వద్దంటున్న కాంగ్రెస్ నేతల్ని ఊరి పొలిమేర అవతలకు తరిమి కొట్టండి' అని ప్రజలకు కెటిఆర్ పిలుపును ఇచ్చారు.



గోదావరిఖని సభలో బాణం ఎక్కుపెట్టిన రేవంత్

## రామగుండమా! బొందలగడ్డా?

**తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది నల్ల సూర్యులే**

సింగరేణి ఎన్నికలు వాయిదా వేయిస్తున్న కెసిఆర్

'ఖని' సభలో నిప్పులు చెరిగిన పిసిసి చీఫ్ రేవంత్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంకు బొగ్గు బాయిలు రాలే.. ఓసిపిలతో గుట్టలు పెరుగుతున్నాయి.. అండర్ గ్రౌండ్ బొగ్గు బాయిలు రాలే... కొత్త బొగ్గు బాయిలు మొదలు పెట్టలేదు... మారు పేరు మారలేదు.. రిటైర్డు కార్మికుల పెన్షన్ పెరగలేదు.. ఇస్తారన్న 200 గజాల భూమి ఇవ్వలేదు.. కార్మికులకు స్వంత ఇంటి కల నెరవేరలే... ఆదాయ పన్ను పోలేదు.. ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల మాఫియా పెరిగింది.. నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగినయి... సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గం అని గోదావరిఖనిలో శనివారం జరిగిన విజయ భేరి సభలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రజలు, కార్మికులను ఉద్దేశించిమాట్లాడిన మాటలు ఇవి. అయితే రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు కెసిఆర్ ప్రభుత్వంపై బాంబులు పేలాయి. దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన రేవంత్ రెడ్డి ఉపన్యాసంను ప్రజలు, కార్మిక వర్గం అత్యంత ఆసక్తిగా ఉత్సాహంగా విన్నారు. రేవంత్ రెడ్డి సిఎం కెసిఆర్‌పై అవినీతి ఆరోపణలు చేసినప్పుడు కెసిఆర్‌ను గద్దె దించేందుకు ప్రజలు ఆలోచించాలని గట్టిగా చెప్పినప్పుడు ప్రజలు, యువకులు కూడా ఆనందంగా కేకలు వేశారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ టార్గెట్‌గా ఆర్‌ఎఫ్‌సిఎల్ అవినీతి బాణాలు... రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ సిఎం కెసిఆర్‌పై ఏ స్థాయిలో అవినీతి ఆరోపణలు విసిరారో రామగుండం ఎమ్మెల్యే చందర్‌పై కూడా అదే స్థాయిలో ఆరోపణల వర్షం కురిపించారు. గత ఎన్నికల సమయంలో కోరుకంటి చందర్ ఇంట్లో కుటుంబ సభ్యురాలు మృతిచెందడం వలన ≫2

## 25 నుంచి 3 రోజులు ప్రధాని ప్రచారం

**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికలలో భాగంగా ప్రధాని మోడీ వరుసగా 3రోజులుపా పర్యటించనున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నామినేషన్ల పర్వం ముగియడంలో పార్టీలు ప్రచారంవైపు దృష్టిసారించాయి. అందులో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడితో పాటు పలువు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల సిఎంల పర్యటనలు ఖరారు అయ్యాయి. రాష్రంలో ఇప్పటికే పలు సార్లు పర్యటించిన ప్రధాని నరేంద్రమోడి వరుసగా 3 రోజుల ప్రచార కార్యక్రమాలలో పాల్గొనున్నారు. ఈనెల 25వ తేదిన కరీంనగర్ సభలో, 26వ తేది నిర్మల్ సభలో పాల్గొననున్నారు. 27వ తేది హైదరాబాద్‌లో రోడ్ షో నిర్వహించి ప్రజలను ఓట్లను అభ్యర్థించనున్నారు. రాష్ట్రంలో గెలుపే లక్ష్యంగా బిజెపి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ప్రధాని షెడ్యూల్ ఖరారు కావడంతో జనసమీకరణతో పాటు ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు.

## మళ్లీ బిఆర్ఎస్ రాగానే 'గిరిజన బంధు' అందిస్తాం

తెలంగాణ వచ్చాకనే తండాల అభివృద్ధి: మంత్రి హరీష్‌రావు



**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో సారి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక, సిఎం కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యాక ఖచ్చితంగ గిరిజన బంధు ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఆర్థిక,వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ వచ్చిన తరువాతనే తండాల అభివృద్ధి జరిగిందని, తండాలను కొత్తగ గ్రామపంచాయతీలను చేయటంతో రాజ్యాధికారం లభించిందని,ఈ ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందేనని ఆయన స్పష్టం చేశారు. గిరిజనులంత మెజార్టీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తేనే మూడోసారి సిఎంగ కెసిఆర్ అవుతారని, గిరిజనులు అంత బిఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అబద్దాల కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతారని ఆయన అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలో ఉన్న ఎస్ఎన్ఆర్‌లో రాష్ట్ర స్థాయి గిరిజన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం (బిఆర్ఎస్) మాజీ ఎంపి సీతారామ్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. దీనిలో రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ మంత్రి టి.హరీశ్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3,176 కొత్తగ తండాలను గ్రామపంచాయతీలుగ చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. గిరిజన వాసులకు రాజ్యాధికారం కల్పించి, గ్రామపంచాయతీల భవనాలు నిర్మించుకోవటం జరిగిందన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య,ఉద్యోగాలకు సౌలభ్యం కల్పించటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను పట్టించుకోలేదని హామీలు ఇచ్చి మోసాలు చేసిందని ఆయన విమర్శించారు. గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చి రైతుబంధు ఇవ్వటంతో పాటు విద్యుత్ సౌకర్యం కూడ కల్పించిందన్నారు. గిరిజనుల పిల్లల కోసం గురుకులాలు ప్రారంభించి జూనియర్ కళాశాల వరకు విద్యా సౌకర్యం కల్పించటం జరిగిందన్నారు. 4వేల కోట్లతో తండాలకు రాష్ట్ర వ్యాప్తంగ బిటి రోడ్లు వేసుకోవటం జరిగిందన్నారు. 350కోట్ల రూపాయలతో 3-పేజ్ విద్యుత్ సౌకర్యాన్ని గిరిజన ప్రాంతాల్లో కల్పించటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాజకీయాలు చేస్తుందని నమ్మితే నష్టపోతారని ఆయన అన్నారు. సేవాలాల్ మహారాజ్, కొమురంభీమ్‌ల స్ఫూర్తితో ఆదివాసి,బంజార, లంబాడి గిరిజన వాసులు ముందుకు వెళ్లాలని బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగ ఉండాలని, మరోసారి బిఆర్ఎస్‌ను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు. సర్పంచుల బిల్లుల పెండింగ్‌లో ఉన్న వాటిని ఎన్నికల తరువాత చెల్లించటం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజనులంత సిఎం కెసిఆర్‌కు అండగ ఉండాలని తండాలను,గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా చేసి ఎంతో మంది గిరిజనులకు రాజకీయ భవిషత్‌ను సిఎం కెసిఆర్ చూపారని అన్నారు. గిరిజనుల పిల్లల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని, గిరిజన రైతులకు పోడుభూముల సమస్యలు తీర్చి 4లక్షల8వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చి అన్ని రకాలు ఆదుకున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య వచ్చాక 75ఏళ్ల తండాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోలేదని మోసం చేశాయని, ద్రోహం చేసినట్లు ఆమె విమర్శించారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే పట్టించుకుందని ఆమె స్పష్టం చేశారు. సేవాలాల్‌జయంతిని, కొమురంభీమ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని గతంలో ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకుందాం, మరోసారి సిఎంగ కెసిఆర్‌ను చేసుకుందామని బిఆర్ఎస్‌ను గెలిపించాలని ఆమె గిరిజనులను కోరారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీలు గిరిజనులకు అన్యాయం చేసినట్లు విమర్శించారు. మూడోసారి సిఎంగ కెసిఆర్ కావాలని గిరిజన జాతి కోరుకుంటుందని మంత్రి సత్యవతిరాథోడ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపి కవిత, మాజీ ఎంపి సీతారామ్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జడ్పీచైర్మన్, ఎంపిపిలు,జడ్పీటిసిలు, నాయకులు బింధు, సంజీవ్, సూర్య, పలువురు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర,జిల్లాల నాయకులు, గిరిజనవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో యువ డాక్టర్లు, ఇంజినీర్లు

ప్రధాన పార్టల నుంచి పోటీ చేస్తున్న యువత

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువత పోటీ చేస్తున్నారు. డాక్టర్లుగా, ఇంజనీర్లుగా ఉన్న 30 ఏళ్ల లోపు యువత ఎన్నికల బరిలో ఉన్నారు. వారందరూ కూడా ప్రధాన పార్టీల నుంచే బరిలో ఉండటం మరో విశేషం. తాము ఉద్యోగాల్లో ఉన్నప్పటికీ.. వాటి కంటే రాజకీయాల్లోకి వస్తే ఎక్కువ మందికి ప్రజాసేవ చేయవచ్చనే ఉద్దేశంతో రాజకీయాల వైపు వస్తున్నట్టు వారు చెబుతున్నారు. ఇద్దరు, ఇద్దరు ఇంజనీర్లు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఒకవేళ వారు ఎన్నికల్లో గనుక గెలిస్తే వారే అసెంబ్లీలో పిన్న వయస్కులుగా చరిత్ర సృష్టించనున్నారు.

మెతుకుసీమగా పేరున్న మెదక్ జిల్లాలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన డాక్టర్ మైనంపల్లి రోహిత్ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 26 ఏళ్ల వయస్సున్న రోహిత్ మేడ్చల్‌లోని ఒక మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ప్రస్తుతం డాక్టర్‌గా కొనసాగుతూనే ప్రజాసేవ చేస్తున్న రోహిత్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇక వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజవర్గం నుంచి మామిడాల యశస్విని రెడ్డిని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. 2018లో బీటెక్ పూర్తి చేసిన యశస్వినీ వివాహం అనంతరం అమెరికా వెళ్లారు. అక్కడ కొంతకాలం స్థిరాస్థి వ్యాపార సంస్థలో పనిచేశారు. వాస్తవంగా అయితే పాలకుర్తి నుంచి యశస్విని రెడ్డి అభ్యర్థి కాదు. ఇటీవలనే విదేశాల నుంచి ఇండియాకు వచ్చిన హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి పాలకుర్తి టికెట్‌ను కాంగ్రెస్ కేటాయించింది. కానీ ఆమె ఇండియాలో పౌరసత్వం కోసం చేసుకున్న దరఖాస్తు పెండింగ్‌లో ఉండటంతో ఆమె పోటీ నుంచి తప్పుకొని తన కోడలు అయిన యశస్విని రెడ్డికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరడంతో .. కాంగ్రెస్ అంగీకరించి యశస్వినికి పాలకుర్తి టికెట్‌ను ఫైనల్ చేశారు. దీంతో ఆమె అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. ఇక మరో ఐఐటీయన్ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి ఓదెల మండలం కనగర్తికి చెందిన 27 ఏళ్ల దాసరి ఉష బీఎస్పీ పార్టీ నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తోంది. ఉష ఖరగ్‌పూర్ ఐఐటీలో 2018లో బీటెక్ పూర్తి చేశారు. ఆ తరువాత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఉష పనితీరు మెచ్చుకున్న ప్రవీణ్ కుమార్ పెద్దపల్లి అసెంబ్లీ టికెట్‌ను ఉషకు కేటాయించారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 30 ఏళ్ల చిట్టెం పర్ణికారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. ఆమె ప్రస్తుతం భాస్కర మెడికల్ కాలేజీలో పీజీ(రేడియాలజిస్టు) గా పనిచేస్తున్నారు. ఆమె తాత చిట్టెం నర్సిరెడ్డి మక్తల్ ఎమ్మెల్యేగా పనిచేశారు. పర్ణికా తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి పీసీసీ కార్యదర్శిగా పనిచేశారు. ఇప్పుడు పర్ధికారెడ్డి నారాయణ పేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు.

## దీపావళి తర్వాతే ఎన్నికల మేనిఫెస్టో

**బిజెపి చేతుల్లో కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు**

**ఓటమి ఖాయం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాత వార్త:** బిజెపి అభ్యర్థుల చేతుల్లోనే కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు ఓడిపోవడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. బిఆర్ఎస్ గోషామహల్ టికెట్ ఆశించిన భంగపడ్డ ప్రేమ్‌సింగ్ కాసేపటికి క్రితమే బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బిజెపిలో రాశారు. నాగార్జునసాగర్‌కు చెందిన పలువురు నేతలు సైతం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు సీట్ల కోసం చేరుతుంటారని, ఇది సహజంగా జరిగే ప్రక్రియ అన్నారు. కానీ బిజెపిలో ప్రేమ్‌సింగ్ రాథోడ్ ఏం ఆశించకుండా చేరుతున్నారన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు బిజెపికి అవకాశం ఉందన్నారు. త్వరలోనే బిజెపి ఎన్నికల ప్రణాళికలను ప్రకటిస్తామన్నారు. బిజెపి అగ్రనేతలు, శివసేన నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బిజెపిపై అబద్ధపు ప్రచారం చేస్తున్నాయన్నారు. బిజెపి, ఎంఐఎం పార్టీలు ఒక్కటే అన్నారు. ఎంఐఎం పార్టీతో కలిసే అవకాశం లేదన్నారు. మజ్లీస్ పార్టీతో కలిసి లాభపడింది కాంగ్రెస్ అన్నారు. మా కంఠంలో ప్రాణం ఉన్నత వరకు మజ్లీస్‌కు కలవబోమని, వాళ్లతో లాభపడింది, పొత్తుపెట్టుకున్నది కాంగ్రెస్, బిఆర్ఎస్ మాత్రమే అన్నారు. మతకలహాలు చేసే పార్టీతో మేము ≫2

# పనిచేసే ప్రభుత్వాన్నే ప్రజలు ఆశీర్వదిస్తారు

## పార్ట్‌నర్స్ ఇన్ ప్రోగ్రెస్ ప్రోగ్రామ్‌లో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్నే ఆశీర్వదిస్తారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం హైదరాబాద్‌లో పార్ట్‌నర్స్ ఇన్ ప్రోగ్రెస్ ప్రోగ్రామ్‌లో మంత్రి పాల్గొన్నారు. జేఆర్‌సీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్‌ను బిఆర్ఎస్ ప్రభుత్వం గణనీయంగా అభివృద్ధి చేసిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో మంచి పురోగతి సాధించామని చెప్పారు.

తాను చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తోందన్నారు. హైదరా బాద్‌లో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని, ఈ మహానగరానికి చారిత్రకంగా గొప్ప పేరుందని అన్నారు. పాత హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందినదని నటుడు రజనీకాంత్ పొగిడిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అభివృద్ధిలో హైదరాబాద్ న్యూయార్క్‌తో పోటీ పడుతోందని అన్నారు.

గత పదేళ్లలో నగరంలో 36 ఫ్లైవోర్లు నిర్మించామని, 39 చెరువులను నవీకరించామని మంత్రి చెప్పారు. మిషన్ భగీరథ కార్యక్రమంతో హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేకుండా చేశామని తెలిపారు. అదే విధంగా దేశంలో నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్, తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని గుర్తు చేశారు.

# బిజెపి, బిఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యం

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ దేశంలో బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్‌తో పొత్తుపెటు ్టకున్నట్టు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశం విజయసారధి అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌లోని మగ్దుమ్ భవన్‌లో జరిగింది. సమావేశంలో నారాయణ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు సీపీఐ నాయకులు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్రస్థాయిలో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. దివంగత ప్రజాగాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో తన గెలుపునకు సహకరించాలని సీపీఐ నాయకులను కోరారు. అందరూ వెన్నెల విజయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# సెంట్రల్ యూనివర్సిటీలకు నిధులు పెంచాలి

### నూతన విద్యావిధానం రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ యూని వర్సిటీలకు ఇస్తున్న నిధులను పెంచాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కేంద్రం రూపొందించిన నూతన విద్యా విధానం రద్దు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 2023-24 విద్యా సంవత్సరం విద్యార్థి గుర్తింపు ఎన్నికల్లో మతోన్మాద ఏబీవీపీని మట్టికరిపించి ఘన విజయం సాధించిన ఎస్ఎఫ్ఐ- ఏఎస్ఏ- టీఎస్ఎఫ్ కూటమికీ, ఓట్లు వేసి గెలిపించిన యూనివర్సిటీ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలిపింది. కేంద్రంలో బీజేపీ తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ, నూతన విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను ఓడించడానికి లౌకిక శక్తులు కలవాల్సిన అవసరం ఉందని సెంట్రల్ యూని వర్సిటీ ఎన్నికలు స్పష్టం చేశాయన్నారు.

# మునుగోడు కాంగ్రెస్ నేత పాల్వాయి స్రవంతి రాజీనామా

## నేడో, రేపో బిఆర్ఎస్‌లో చేరే అవకాశం



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న పాల్వాయి స్రవంతి

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** మునుగోడులో కాంగ్రెస్‌కు షాక్ తగిలింది. ఆ పార్టీ దివంగత నేత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె, గత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌నుంచి పోటీ చేసిన పాల్వాయి స్రవంతి పార్టీకి రాజీనామా చేశారు. ఈమేరకు శనివారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ నాలుగు పేజీల లేఖను కాంగ్రెస్ అధిష్టానికి పంపారు. అనంతరం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో పార్టీ వీడటానికి గల కారణాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పదవులకు రాజీనామా చేస్తూ స్రవంతి భావోద్వేగానికి గురయ్యారు. 'నా రాజీనామా లేఖను సోనియా గాంధీకి పంపించా.. పార్టీని వీడేందుకు దారితీసిన పరిస్థితులు ,నాయత్వం తీరుపై లేఖలో వివరించాను. కొంతకాలంగా పదవులు, టికెట్ల కేటాయింపుల్లో అవకతవకలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌ను వీడాల్సి రావడం బాధగా ఉంది. మా తండ్రి 60 ఏళ్లపాటు కాంగ్రెస్‌తో ప్రయాణం చేశారు. వివిధ హోదాల్లో పార్టీకి సేవలందించారు. ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేట్, బ్రోకర్ పార్టీగా మారి పోయింది. కాంగ్రెస్ చచ్చిపోయిందని పార్టీని వీడి వెళ్లిన రాజగోపాల్‌రెడ్డి మళ్లీ వస్తే కండువా కప్పి 24 గంటల్లో మునుగోడు టికెట్ ప్రకటించారు. ఉప ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలైన తర్వాత పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న నాకు కనీసం ఏ సమాచారం చెప్పడం లేదు. పిసిసి అధ్యక్షుడు స్థానంలో ఉన్న వ్యక్తి అన్నీ తుంగలో తొక్కేశారు. ప్రజాపక్షాన నిలబడేది బిఆర్ఎస్ అని భావిస్తున్నా ..మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మా ఇంటికి వచ్చి పార్టీలోకి ఆహ్వానించారు. దీనిపై రేపోమాపో నిర్ణయం వెల్లడిస్తా' అని స్రవంతి పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తే బిజెపిని ఓడిస్తాం

### మాల ప్రజాసంఘాల జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 11, ప్రభాతవార్త:** బిజెపి రాజకీయ లబ్ధి కోసం ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటిస్తే బీజేపీని ఓడిస్తామని మాల ప్రజాసంఘాల జేఏసీ ఛైర్మన్ జి.చెన్నయ్య హెచ్చరించారు. శనివారం ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వ ర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రధాని మోడీ, బీజేపీ పార్టీ ద్వంద్వవైఖరి ప్రదర్శిస్తూ మాల, మాదిగల మధ్య చిచ్చుపెడు తోందని ఆరోపించారు. బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకుని తీరతామని స్పష్టం చేశారు. తెలంగాణలో మాదిగల కంటే మాలలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, కొన్ని రాజకీయ పార్టీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని లెక్కలు చూపుతూ మాలమాదిగలను విడగొట్టి రాజ్యాధికారంవైపు చూడకుండా వర్గీకరణ అస్త్రాన్ని పదేపదే ప్రయోగిస్తున్నారని ధ్వజ మెత్తారు. ఏదిఏమైనా ఎస్సీ వర్గీకరణను అడ్డుకుతీరతామని, అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. మహాధర్నా కార్యక్రమంలో జేఏసీ నేతలు బైండ్ల శ్రీనివాస్, ఆనంద్‌రావు, కోటేష్, రాజేష్, భాగ్యమ్మ, స్వర్ణలత, మహేష్, జి.నాగరాజు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా రాజకీయ పునరేకీకరణ

### మద్దతు పలికిన రిపబ్లిక్ పార్టీ
### 85-95 స్థానాల్లో కాంగ్రెస్ విజయం తథ్యం
### టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో కెసిఆర్ నిరంకుశ పాలన ఎదుర్కొ నడానికి రాజకీయ పునరేకీకరణ జరుగు తుందని తెలంగాణ ఉద్యమకారులు కూడా కాంగ్రెస్‌లోకి వస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ 85-95 నియోజకవర్గాలలో కాంగ్రెస్ విజయం తథ్యం అని ఆయనఅన్నారు. ప్రజలు స్వచ్ఛంధంగా నామినేషన్ ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగిందని ఎన్నికల నా మినేషన్ ఘట్టంలోనే కాంగ్రెస్ విజయావ కాశాలను వెల్లడించిందని తెలిపారు. 30న ఓట్ల యుద్ధంలో బిజెపి బిఆర్ఎస్‌లను ఓడిం చాలని ప్రజలు కృతనిశ్చయంగా వున్నా రని ఆయన తెలిపారు. డిసెంబర్ 3 తరువాత మూడు రోజుల్లోనే ప్రభుత్వం ఏర్పాటు చేసి డిసెంబర్ 9న మొదటి కేబి నెట్ మీటింగ్ వుంటుంది. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం. వార్ వన్‌సైడ్ అని తాజా సర్వేలు చెబు తున్నాయి. కంటోన్మెంట్‌లో గద్దర్ కూతరురు గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. రిపబ్లిక్ పార్టీ స్వచ్ఛందంగా కాంగ్రెస్‌కు బేషరతుగా మద్దతు తెలిపిందని మల్లురవి తెలిపారు.

# కెసిఆర్ అవినీతికి నిదర్శనం మేడిగడ్డ

### డబుల్‌బెడ్ ఇళ్లు, మూడు ఎకరాల భూమి, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన ఏమీలేవు
### కెసిఆర్ వడ్లను క్వింటాల్‌కు రూ.4,250 అమ్ముకుండు
### రైతుల వడ్లకు కనీసం రూ.2,000 కూడా ఇవ్వరా?
### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



శనివారం ధర్మపురిలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ దోచుకున్న లక్ష కోట్లు కక్కిస్తామని అవినీతికి నిదర్శనం మేడిగడ్డనేనని, అబద్ధాలతో 10 సంవ త్సరాలు కాలం గడిపారని, ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మోసపోరని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో స్వామి వారి దయ, ఈ ప్రాంత వాసుల అభిమానంతో లక్ష్మణ్ కుమార్ గెలిస్తే ఇవిఎంలను మార్చి ఈశ్వర్ ఎమ్మెల్యే అయ్యాడని అన్నారు. అక్రమంగా గెలిచిన ఈశ్వర్ సంక్షేమ శాఖ మంత్రి అయినా ఈ ప్రాంత పేదలకు డబుల్‌బెడ్ ఇళ్లు, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ ,రైతుల రుణమాఫీ దక్కలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన జరుగలేదన్నారు. కాంగ్రెస్ హాయంలో ప్రాణహిత, చేవెళ్ల ద్వారా 38 వేల 500 కోట్లతో 14 లక్షల ఎకరాలకు నీరందించే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. కానీ ప్రాజెక్టుల రీడిజైన్‌ల పేరిట లక్ష కోట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్నారు. దీనికి మేడిగడ్డ బలైందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తిన్నది కక్కిస్తామని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే నిధులు, ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 9 రకాల వస్తువులు కేవలం 185 రూపాయలకే అందించామని అన్నారు. పేదలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు ప్రతినెల 2500 భృతి, 500లకు గ్యాస్ సిలిండర్, రైతు బరోసా పథకం కింద 15 వేలు, పేద వారి ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, నిరుద్యోగులకు 5 లక్షల గ్యారంటీ రుణాల కల్పన కాంగ్రెస్ ఇచ్చి తీరుతుందని అన్నారు. కెసిఆర్ ఫామ్ హౌజ్‌లో 200 ఎకరాల్లో వరి పండించి, కావేరి సీడ్స్ కు క్వింటాళ్లు రూ.4250 చొప్పున అమ్ముకుండు అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రైతుల వడ్లను కెసిఆర్ ప్రభుత్వం క్వింటాళుకు రూ.2 వేల చొప్పున కూడా కొనడం లేదన్నారు. కెసిఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయింది. అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా? అదేమైన పేక మేడనా? ఇసుకపై బ్యారేజి కడితే అది కుంగిపోయింది. ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను బలపర్చాలని నియోజకవర్గ ప్రజలు మద్దతు తెలిపారని పేర్కొన్నారు.

# రేవంత్‌రెడ్డి! భాష మార్చుకో.. నోరు అదుపులో పెట్టుకో

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** రేవంత్‌రెడ్డి భాష మార్చు కోవాలని... నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు. శనివారంనాడు తెలంగాణ భవన్‌లో హైదరాబాద్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అభ్యర్థులతో తలసాని అధ్యక్షతన సమావేశం జరిగింది. భేటీలో నియోజకవర్గాల్లో జరుగుతున్న ప్రచార సరళి, ఈనెల 17 నుంచి జరిగే వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో, 25న జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నోటికి అడ్డు అదుపూ లేని ఒక మూర్ఖుడిని పిసిసి అధ్యక్షుడిగా నియమించిందని విమర్శించారు. ఉన్నత పదవుల్లో ఉన్నవారిపై వ్యక్తిగత విమర్శలు, దూషణలు చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం స్పందించక పోవడం విచారకరమన్నారు. తాము అంత కంటే ఎక్కువగా మాట్లాడగలమని, మాకు సంస్కారం అడ్డు వస్తుందని చెప్పారు. ప్రజలు కూడా గమనిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పార్టీ ఎన్నికల ప్రచారంలో విధానాలపై ప్రజలకు వివరించాలే కానీ పరుష పదజాలం ఉపయోగించడంపై కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించాలని డిమాండ్ చేశారు.

# జానపద గాయని స్నేహాలతామురళి ఇకలేరు



స్నేహాలత మురళి (ఫైల్)

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రముఖ గాయనీ, స్వరకర్త, సంగీత దర్శకురాలు స్నేహలత మురళీ(59) కేన్సర్‌తో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. తెలుగు భాషా ఉద్యమ నాయకులు గిడుగు రామమూర్తి మనమరాలు అయిన స్నేహలత మురళీ, గిడుగు రాజేశ్వరరావు కుమార్తె. జానపద పాటలకు ముఖ్యంగా పెళ్ళి పాటలు పాడటంలో మేటి గాయకురాలిగా ఎంతో పేరుప్రఖ్యాతలను సంపాదించారు. పెళ్ళి వేడుకల్లో పెళ్ళి సంప్రదాయ పాటలు పాడుతూ పాటకు తగినట్లుగా నటిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. జానదప కళారంగానికి స్నేహలత మురళీ తీరనిలోటు అని చెప్పవచ్చు. తెలంగాణ జానపద కళాకారుల సంఘానికి ఉపాధ్యక్షురాలిగా విశేషంగా సేవలందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అద్భుత జానపద గాయనిగా అత్యుత్తమ పురస్కారం' రాజీవ్ ప్రతిభ పురస్కారం' అందుకున్నారు. హంస, కళారత్న లాంటి మరెన్నో పురస్కారాలు అందుకున్నారు. కనుమరుగు అయిపోయిన పెళ్లి పాటల, సంప్రదాయాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బహుప్రాచుర్యం కల్పించారు.

# కాంగ్రెస్‌లో చేరండి

### తుల ఉమతో ఫోన్‌లో మాట్లాడిన మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, నవంబరు 11 , ప్రభాతవార్త :** బీజేపి వేములవాడ టికెట్ ఆశించి భంగపడ్డ తుల ఉమను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ శనివారం తుల ఉమకు ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరితే సముచిత స్థానం కల్పిస్తామని హామి ఇచ్చారు. తన అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని ఉమ చెప్పినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ కూడా శుక్రవారం తుల ఉమను కలిసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

# డిక్లరేషన్‌లో బిసి బిల్లు ప్రస్తావన ఏదీ?

### ● రిజర్వేషన్లపై కాంగ్రెస్ స్పష్టమైన వైఖరి ప్రకటించాలి: ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బిసి డిక్లరేషన్‌లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బిసిబిల్లు ప్రస్తావనే లేదని బిసిసంక్షేమసంఘం జాతీయ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈమేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. బిసిబిల్లు ప్రస్తావన లేకుండా బిసిడిక్లరేషన్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. దేశంలో బిసిలందరూ రాజ్యాధికా రంలో వాటా కోరుకుంటన్నారని, చట్టసభల్లోన్న రిజంర్వేషన్లు కల్పిస్తే అధిపత్యం పోయి 50శాతం ఎమ్మెల్యే, ఎంపి సీట్లు వస్తాయన్నారు. లేకపోతే ప్రతి ఎన్నికల ముందు బిసిలు టికెట్లు కోసం, ఉద్యమాలు, పోరాటాలు, సభలు పెట్టి ఒత్తిడి చేయాల్సి వస్తుందన్నారు. ఇలా గత 76ఏళ్లుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. కామారెడ్డిలో బిసిడిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రతిపార్లమెంట్‌లో 2సీట్లు మొత్తం 34 సీట్లు అని చెప్పి కేవలం 20సీట్లే కేటాయించిదన్నారు. బిసిడిక్లరేషన్‌లో రాజకీయ రిజర్వేషన్లు పెడితే ఆపార్టీపై ప్రజలకు నమ్మకం ఏర్పడేదన్నారు. కాంగ్రెస్-బిజెపి పార్టీలు బిల్లుపెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదో బిసిలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజాస్వామ్య దేశంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి బిసిలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించినప్పుడే న్యాయం జరుగుతుందని కృష్ణయ్య పేర్కొన్నారు.

# మా ఆకాంక్షలు నెరవేర్చేది బిజెపియే

### ఈ సమాజం మమ్మల్ని పశువులకంటే హీనంగా చూసింది
### మాదిగలను ఇప్పుడిప్పుడే చైతన్యపరుస్తున్నాం
### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశాన్ని కాపాడే విషయంలో, దేశాన్ని అభివృద్ధి చేసే విషయంలో ప్రధాని మోడిని మించిన నాయకుడు లేరని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభ జరిగింది. ఈ సభకు ప్రధాన మంత్రి నరేంద్రమోడితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మమ్మల్ని ఈ సమాజం మనుషులుగా చూడలేదన్నారు. మమల్ని పశువులకంటే హీనంగా చూశారన్నారు. మాకు ధైర్యం చెప్పడానికి వచ్చిన మోడికి ధన్యవాదాలు అన్నారు. మేము ఊహించని కల ఇది అన్నారు. సామాజిక న్యాయంపై బిఆర్ఎస్, కాంగ్రెస్ మాటలు మాత్రమే చెబుతున్నాయన్నారు. మా ఆకాంక్షలను నెరవేర్చేది బిజెపియే అన్నారు. బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ బిజెపి అన్నారు. తెలంగాణాకు బిసిని సిఎంగా చేస్తామని చెప్పింది ఒక్క బిజెపి అన్నారు. మోడికి సామాజిక స్పృహ ఉంది కాబాట్టే మా సభకు వచ్చారన్నారు. బలహీన వర్గాల కష్టాలకు ప్రధానికి బాగా తెలుసునన్నారు. దళిత, గిరిజన బిడ్డలను రాష్ట్రపతులను చేసిన ఘనత ప్రధాని మోడిదే అన్నారు. దళితుడిని రాష్ట్రపతి చేసిన ఘనత మోడికి దక్కుతుందన్నారు. కెసిఆర్ మంత్రి వర్గంలో ఒక్క మాదిగ మంత్రి కూడా లేడన్నారు. ఒక్క జనాభా లేని కులాలకే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. తెలంగాణలో మాదిగలను అణచి వేశారన్నారు. బలహీనవర్గాల నాయకుడు కాబట్టే బిసిని సిఎం చేస్తానని చెప్పాడన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు మాదిగలను మోసం చేస్తునానయని, మూడు, నాలుగు సార్లు గెలిచినా మాదిగలను మంత్రులను చేయలేదన్నారు. సామాజిక న్యాయం గురించి కథలు చెప్పేది కాంగ్రెస్, చేసి చూపేది బిజెపి అన్నారు. మా వాటా మాకు దక్కాలంటూ 30 సంవత్సరాలు పోరాటం చేస్తున్నానని, అన్ని పార్టీలు మద్దతు ఇచ్చారని, కానీ ఎవరూ చేయలేదన్నారు. ఈ దేశ సంక్షేమ ఫలాలు అత్యంత పేదకులాలకు అందాలి, మోడి మాట ఇవ్వరని, ఇస్తే అమలు చేయకుండా ఉండరన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తిచేస్తే మోడికి మేము మద్దతు ఇస్తామన్నారు. పార్టీలకు అతీతంగా మోడికి అండగా నిలబడతామని, ఓ లక్ష్మణుడిగా మోడీకి తోడుంటా అన్నారు.

# ప్రభుత్వానికి మైనార్టీ హక్కులపై మాట్లాడే నైతికత లేదు

### వారి రిజర్వేషన్‌పై మంత్రి కెటిఆర్‌ది అవగాహనరాహిత్యం
### నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వంకు మైనార్టీ హక్కులపై మాట్లాడే నైతికత లేదని అదే విధంగా మైనార్టీ రిజర్వేషన్‌పై కెటిఆర్ అవగాహనలేకుండా మాట్లాడు తున్నారని నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. నిజామాబాద్ ఆటో నగర్‌లో 12, 13 డివిజన్‌లో ముస్లిం మహిళల ఆత్మీయసదస్సులో ఆయన ప్రసంగించారు. నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి మాజీ మంత్రి షబ్బీర్‌అలీ మాట్లాడుతూ కెటిఆర్‌కు మైనార్టీ డిక్లరేషన్‌పై మాట్లాడే హక్కులేదని అన్నారు.

కాంగ్రెస్ పేదల పార్టీ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట తప్పినారు. మేము ఇచ్చిన 4శాతంలో ఒక పర్సెంట్ కోత పెట్టారు. మైనార్టీబందు కోసం 30శాతం కమీషన్ తీసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ హాయాంలో రేషన్ షాపుల్లో 9రకాల వస్తువులు దొరికేది ఇపుడు బియ్యం మినహా ఏవీ ఇవ్వడంలేదు. మేం 4శాతం రిజర్వేషన్ ఇవ్వడం వల్లే ఎంతో మంది డాక్టర్లు ఇంజనీర్లు అయ్యారని గుర్తుచేశారు. రిజర్వేషన్ తొలగించి మైనార్టీల విద్యాఅవకాశాలు లేకుండా చేసే కుట్ర చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం మూడు ఒక్కటే అని ప్రజలు భావించాలనికోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కేశవ వేణు, తాహెర్, బిన్‌హందన్, జావిద్‌అక్రమ్ నజీబ్‌అలీ, అర్షద్ ముజాహిద్‌ఖాన్‌నయిమ్ షెహరాన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం కట్టడికి 'వేర్ ఇట్' యాప్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం కట్టడ చేసేందుకు అబ్కారి శాఖ ఆధ్వర్యంలో వేర్ ఇట్ అనే యాప్ అందుబాటులోకి తెచ్చింది. అక్రమ మద్యం అని అనుమానం అనిపిస్తే చాలు వెంటనే మద్యం సీసాను స్కాన్ చేస్తే అది అసలు మద్యమా లేక నకిలీ మద్యమా అని తెలిసి పోతుంది. మద్యం సీసా స్కాన్ చేస్తే మద్యం ఎక్కడ తయారైంది. ఏ దుకాణంలో అమ్ముడు పోయింది సీసాధర ఎంత దానిలోని ఆల్కాహాల్ శాతం ఎంత అనేది తెలుసుకోవడానికి వీలు అవుతుంది. వెంటనే 18004252523 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. రాష్ట్రంలో అక్రమంగా ఎవరైనా పెద్ద మొత్తంలో మద్యం నిల్వచేస్తే కూడా టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసేలా ప్రజలను అబ్కారిశాఖ ఎన్నికల సందర్భంగా చైతన్యంచేస్తున్నది.

# తెలంగాణలో ఉద్యోగులకు సోమవారం సెలవు రద్దు!

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 13వ తేదీ సోమవారం దీపావళి సెలవు రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాస్తవంగా దీపావళి సెలవును ఈనెల 12వ తేదీ ఆదివారంగా ప్రభుత్వం సెలవుల జాబితాలో పేర్కొంది. అయితే ఉద్యోగ సంఘాల విజ్ఞప్తితో తెలంగాణ ప్రభుత్వం దాన్ని 13వ తేదీకి మార్చింది. అయితే అసెంబ్లీ ఎన్నికల నామినేషన్లను సోమవారం పరిశీలించాల్సి ఉన్న నేపథ్యంలో ఆ రోజు సెలవు ఇస్తే సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఎన్నికల కమిషన్ భావిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు సోమవారం సెలవు ఇస్తే ఎన్నికల షెడ్యూల్‌ను ఒక రోజు ముందుకు మార్చాల్సి ఉంటుందని ఎన్నికల కమిషన్ కార్యాలయం రాష్ట్ర సర్కార్‌కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు సోమవారం సెలవు ఇస్తుందా లేదా అనేది చర్చనీయాంశమైంది.

# వరి కోత యంత్రాలకు భారీ డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఒకేసారి వరి చేలు కోతలకు భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో వరి కోత యంత్రాలకు, కూలీలకు గిరాకీ పెరిగింది. రూ.400 కూలీ ఇస్తామన్నా కూలీలు దొరకని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా వరి కోత యంత్రాలకు డిమాండ్ పెరగడంతో వాటి అద్దె ధరలను భారీ పెంచారు. తమిళనాడు, పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వరి కోతలకు హార్వెస్టర్లను తెప్పిస్తూ వరి కోతలు జరుపుతున్నారు. దీంతో గతేడాది కంటే పెంచి రేట్లు వసూలు చేస్తున్నారు. వారం రోజుల క్రితం వరి చేలు కోయడానికి యంత్రానికి గంటకు రూ. 1,800 నుండి రూ. 2,000 వరకూ తీసుకున్నారు. రాష్ట్రంలో వరి కోతలు జోరందుకోవడంతో వాటికి డిమాండ్ ఏర్పడింది. దీంతో ప్రస్తుతం వరి కోయడానికి గంటకు రూ. 2,200 నుండి రూ. 2,800 వరకూ పెంచి వసూలు చేస్తున్నారు. అదే బురద భూముల్లో గంటకు రూ. 3,500 నుండి రూ. 4 వేల వరకూ అవకాశాన్ని బట్టి వరికోత యంత్రాలకు అద్దె తీసుకుంటున్నారు.

# కాంగ్రెస్‌కు ముస్లింలీగ్ బేషరతుగా మద్దతు

### ఐయుఎంఎల్ సెక్రటరీ కుర్రామ్ అనిష్ఒమర్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు భేషర్తుగా ఐయుఎంఎల్ ముస్లింలీగ్ భేషరతుగా మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ సెక్రటరీ కుర్రామ్ అనిష్ ఒమర్ ఒక ప్రకనటలో తెలిపారు. ముస్లిం లీగ్ మద్దతుదారులు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ మాత్రమే న్యాయం చేస్తుందని కేరళలో ముస్లింలతో మంచి సంబంధాలు నెరిపేది కాంగ్రెస్ మాత్రమే అని ఆయన గుర్తుచేశారు. రెండు పార్టీలు కలిసి కేరళను అభివృద్ధి చేశాయని ఆయన తెలిపారు.

